SL. No. : L

ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 57 ]
Total No. of Questions : 57 ]

**CCE PR**

[ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 8
[ Total No. of Printed Pages : 8

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 85-L** **Code No. : 85-L**

# ವಿಷಯ : ಸಮಾಜ ವಿಜ್ಞಾನ

## Subject : SOCIAL SCIENCE

**(ತೆಲುಗು ಭಾಷಾಂತರ / Telugu Version)**

**(ಹೊಸ ಪಠ್ಯಕ್ರಮ / New Syllabus)**

**(ಪುನರಾವರ್ತಿತ ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ / Private Repeater)**

ದಿನಾಂಕ : 19. 06. 2017 ] [ Date : 19. 06. 2017

ಸಮಯ : ಬೆಳಿಗ್ಗೆ 9-30 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 12-45 ರವರೆಗೆ ] [ Time : 9-30 A.M. to 12-45 P.M.

ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100 ] [ Max. Marks : 100

*విద్యార్థులకు సాధారణ సూచనలు :*

1. ఈ ప్రశ్నపత్రిక 57 లక్ష్యాత్మక మరియు విషయాత్మక ప్రశ్నలు కల్గియున్నవి.

2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో సీల్ చేయడమెనది. పరీక్ష ప్రారంభ సమయం కాగానే ప్రశ్నపత్రిక కుడివెపున చింపి తెరువవలెను. ప్రశ్నపత్రికలోని పుటలన్నియూ సరిగ్గావున్నాయా అని పరీక్షించండి.

3. లక్ష్యాత్మక మరియు విషయాత్మక విధానపు ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.

4. కుడివెపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు / మార్కులను సూచించును.

5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమెనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

TEAR HERE TO OPEN THE QUESTION PAPER
ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆಯನ್ನು ತೆರೆಯಲು ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ

ಇಲ್ಲಿಂದ ಕತ್ತರಿಸಿ

Tear here



CAREERINDIA
www.careerindia.com

CAREERINDIA



I. ప్రతి అసంపూర్ణ వాక్యం / ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయ జవాబులున్నాయి. అందులో ఒక్కటి మాత్రమే సరైన జవాబు. ఆ సరైన జవాబును ఎన్నుకొని, క్రమాక్షరంతో సంపూర్ణ జవాబును రాయండి : 10 × 1 = 10

1. **A** పట్టిలో నాయకులు మరియు **B** పట్టిలో వారు అలంకరించిన పదవులను ఇచ్చారు. వాటిని సరిగ్గా జతపరిచి సరియైన జవాబు గుంపును గుర్తించండి :

| ***A* పట్టి** | ***B* పట్టి** |
|---|---|
| (a) జవహర్‌లాల్ నెహ్రూ | (i) మొదటి రాష్ట్రపతి |
| (b) డా॥ రాజేంద్ర ప్రసాద్ | (ii) మొదటి హోం మంత్రి |
| (c) సర్దార్ వల్లభభాయ్ పటేల్ | (iii) రాష్ట్రాల పునర్వ్యభజన కమిషన్ |
| (d) న్యాయమూర్తి ఫజల్ అలి | (iv) మొదటి ప్రధాన మంత్రి |

| | ***a*** | ***b*** | ***c*** | ***d*** |
|---|---|---|---|---|
| (A) | iii | iv | i | ii |
| (B) | iv | i | ii | iii |
| (C) | i | ii | iii | iv |
| (D) | ii | iii | iv | i |

2. ఈ కింది వారిలో 'శాంతి, ఆహారం మరియు భూమి' అను జనప్రియ ప్రకటన ఇచ్చిన నాయకుడు

(A) జోసెఫ్ స్టాలిన్ (B) ముసోలిని

(C) మవోత్సె-తుంగ్ (D) లెనిన్

3. 26/11 లో ముంబైలోని తాజ్‌మహల్ హోటల్ పైన ఉగ్రవాదుల దాడి ఈ దేశాల మధ్య సంబంధానికి హాని తెచ్చింది

(A) భారతదేశం–నేపాల్ (B) భారతదేశం–మయన్మార్

(C) భారతదేశం–పాకిస్తాన్ (D) భారతదేశం–శ్రీలంక



www.careerindia.com

CAREERINDIA



4. అక్టోబర్ 24. 1945 ఒక విశేషమైన రోజు, ఎందుకంటే

(A) ప్రపంచసంస్థ ( UNO ) స్థాపించబడింది.

(B) కామన్‌వెల్త్ దేశ సంఘం స్థాపించబడింది.

(C) యూరోపియన్ యూనియన్ స్థాపించబడింది.

(D) సార్క్ ప్రాంతీయ సంఘం స్థాపించబడింది.

5. సంపాదనలో భేద-భావాలను నిర్మూలించడానికి ప్రభుత్వ 1976 లో అమల్లోకి తెచ్చిన చట్టం

(A) ఉద్యోగ ఖాయం యోజన (B) అస్పృశ్యత నిషేధ చట్టం

(C) బాలకార్మిక నిషేధ చట్టం (D) సమాన వేతన చట్టం

6. ఈ భూపటములో గుర్తించిన నదీలోయల పథకాలను సరిగ్గా జతపరిచినది :




(A) 1 — కోసి, 2 — నర్మదా, 3 — హిరాకుడ్

(B) 1 — నాగార్జునసాగర్ , 2 — నర్మదా, 3 — కోసి

(C) 1 — నర్మదా, 2 — కోసి, 3 — నాగార్జునసాగర్

(D) 1 — కోసి, 2 — నాగార్జునసాగర్, 3 — నర్మదా

7. 'సువర్ణ క్రాంతి' అనునది ఈ క్షేత్రంలో ప్రగతిని సూచిస్తుంది

(A) బంగారు గనుల త్రవ్వకం (B) తోటల పెంపకం

(C) పాడి పరిశ్రమ (D) చేపల పెంపకం

www.careerindia.com

CAREERINDIA



8. 'భారత దేశానికి ప్రణాళికా ఆర్థిక వ్యవస్థ' అను పుస్తకాన్ని రచించినవారు
   (A) సర్ ఎం. విశ్వేశ్వరయ్య (B) డా॥ ఎం.ఎస్. స్వామినాథన్
   (C) డా॥ వర్గీస్ కురియన్ (D) డా॥ నార్మన్ బోర్లాగ్

9. జమ చేసిన డబ్బును నిర్దిష్ట అవధికి ముందుగా వాపసు పొంద డానికి సాధ్యంకాని బ్యాంకు ఖాతా రకం
   (A) పొదుపు ఖాతా (B) ప్రస్తుత ఖాతా
   (C) ఆవర్తనా నిల్వఖాతా (D) నిశ్చిత నిల్వఖాతా

10. శ్రీ ప్రతాప్ రెడ్డిగారు ఈ కింది సంస్థకు సంబంధించినవారు
   (A) అపోలో వైద్యశాలల గుంపు (B) రిలయన్స్ సంస్థ
   (C) విప్రో సాంకేతిక జ్ఞాన సంస్థ (D) బయోకాన్ సంస్థ

II. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంతో జవాబు రాయండి : $14 \times 1 = 14$

11. కాలచక్రం అనగానేమి ?

12. 1909 వ మింటో-మార్లె సంస్కరణలు భారతదేశ విభజనకు నాంది అయినది, ఎట్లు ?

13. భారతదేశంలో ఒక భాగాన్ని సుదీర్ఘకాలం పాలించిన యురోప్ దేశం ఏది ?

14. కర్నాటక ప్రభుత్వం డా॥ డి.ఎం. నంజుడప్ప సమితిని ఎందుకు నియమించింది ?

15. ప్రపంచసంస్థయొక్క ధర్మకర్తృత్వ మండలి కార్యాలు తక్కువైనవి, ఎందుకు ?

16. మన రాజ్యాంగంలోని 24వ విధి ఏమని ప్రతిపాదించింది ?

17. భారత ప్రభుత్వం 'ప్రసవ పూర్వ లింగపరీక్ష తంత్రాల ప్రతిబంధక చట్టం'ను అమల్లోకి తెచ్చింది, ఎందుకు ?

18. దక్షిణ భారతదేశంలో అత్యంత ఎత్తైన పర్వత శిఖరం ఏది ?

19. భారతదేశంలో స్థలాంతర వ్యవసాయం తక్కువైయింది, ఎందుకు ?

20. పెట్రోలియంను 'ద్రవరూప బంగారం' అని ఎందుకు పిలుస్తారు ?

21. భారతదేశ 'సిలికాన్ సిటి' ఏది ?

www.careerindia.com

CAREERINDIA



22. పంటకోత తరువాతి సాంకేతికజ్ఞానం అనగానేమి ?

23. భారతదేశంలో ఆర్థిక సంవత్సరం అవధి ఏది ?

24. ప్రభుత్వం జిల్లా పారిశ్రామిక కేంద్రాలను స్థాపించు ప్రముఖ ఉద్దేశమేమి ?

III. కింది ప్రశ్నలకు రెండు నుండి నాలుగు వాక్యాలలో జవాబు రాయండి : $25 \times 2 = 50$

25. ప్లాసి యుద్ధ పరిణామాలేవి ?

26. శ్రీరంగపట్టణ ఒప్పందం షరుత్తులేవి ?

27. భారతదేశ సాంఘిక మరియు మత సంస్కరణలకు రాజా రామ్‌మోహన్ రాయ్ చేసిన సేవలేవి ?

లేదా

సత్యశోధక సమాజం ప్రతిపాదించిన సంస్కరణలేవి ?

28. నాజి సిద్ధాంతం జర్మనీని ఎట్లు నాశనం చేసింది ?

29. మహిళల హోదా ఉత్తమ పరచడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలేవి ?

30. భయోత్పాదనతో ఏర్పడు పరిణామాలేవి ?

31. వివాద స్వరూపంను వివరించండి.

32. 'భారతదేశ వ్యవసాయం మాన్సూన్ పవనాలతో దాగుడు మూతలాట అయింది' ఎందుకు ?

33. మట్టి హరింపు వల్ల ఏర్పడు పరిణామాలేవి ?

34. అరణ్యాలను ఎట్లు సంరక్షించవచ్చు ?

35. ప్రకృతి విపత్తులను ఎదుర్కొనుటలో దూరసంవేది సాంకేతిక జ్ఞానం ఎట్లు సహాయపడుతున్నది ?

36. సముద్రతీరకోతను ఎట్లు అరికట్టవచ్చును ?

37. ప్రజలు గ్రామీణ ప్రదేశాల నుండి నగరాలకు వెళ్ళు వలసల నుండి ఏర్పడు పరిణామాలేవి ?

38. తలసరి ఆదాయం అభివృద్ధియొక్క నిజమైన మాపనం కాకూడదు, ఎందుకు ?

39. ప్రపంచీకరణం వలన పరిసర కాలుష్యం అధికమెయింది. సమర్థించండి.

www.careerindia.com

CAREERINDIA



40. యురోపియన్లు భారతదేశానికి పర్యాయ మార్గాలను కనుగొనుటకు కారణాలేవి ?

41. శీతల సమరం సందర్భంలో ఏర్పడిన రెండు శక్తికూటములను పేర్కొనండి.

42. రష్యాలో స్టాలిన్ చేపట్టిన సంస్కరణా విధానాలేవి ?

43. భారతదేశంలో అక్షరాస్యతను వృద్ధిచేయడానికి చేపట్టిన విధానాలేవి ?

44. భారతదేశంలో పర్యావరణ సంరక్షణ కొరకు జరిపిన సామూహిక ప్రతిఘటనలు పేర్కొనండి.

45. భారతదేశపు నాలుగు ప్రధాన భూస్వరూపాలేవి ?

46. భారతదేశ శీతోష్ణస్థితిపై ప్రభావం చూపు అంశాలేవి ?

47. భారతదేశ పశ్చిమ తీరంలోవున్న ఓడరేవులను పేర్కొనండి.

48. ప్రభుత్వం ప్రారంభించిన రెండు వసతి ప్రణాళికలను పేర్కొనండి.

49. బ్యాంకు అను పదం ఎట్లు వచ్చింది ?

IV. ఈ కింది ప్రశ్నలకు ఆరు లేదా ఎనిమిది వాక్యాలతో జవాబు రాయండి : $6 \times 3 = 18$

50. 1857 నాటి భారతదేశ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం నిరీక్షిత ఫలితాలను ఇవ్వలేదు. కారణాలను తెల్పండి.

*లేదా*

'భారతీయ విద్యా క్షేత్రంపై బ్రిటిష్ పరిపాలనా మహత్తరమైన పరిణామాలు ఏర్పడినవి'. సమర్థించండి.

51. భారతదేశ విదేశాంగనీతిపై ప్రభావం చూపు అంశాలేవి ?

*లేదా*

ఇటీవల రోజులలో చైనాతోమన బాంధవ్యాలు చెడిపోవడానికి కారణాలేవి ?

52. ప్రభుత్వం అస్పృశ్యత నివారణకు ఎట్లు ప్రయత్నిస్తుంది ?

*లేదా*

నిరుద్యోగ సమస్యకు పరిష్కార మార్గాలేవి ?

www.careerindia.com

CAREERINDIA



53. భారతదేశంలో రోడ్డు రవాణా ఎదుర్కొంటున్న సమస్యలేవి ?

*లేదా*

పరిశ్రమల స్థానికీకరణంపైన ప్రభావం చూపు అంశాలేవి ?

54. గ్రామీణాభివృద్ధిలో పంచాయతిరాజ్ సంస్థల పాత్రను వివరించండి.

*లేదా*

సర్వజన ద్రవ్య మహత్వాన్ని వివరించండి.

55. బ్యాంకు ఖాతా తెరవడం వలన మనకు కలిగే ప్రయోజనాలేవి ?

*లేదా*

భీమాపాలిసి పొందునప్పుడు అనుసరించాల్సిన విధానాలేవి ?

V. **ఈ కింది ప్రశ్నలకు ఎనిమిది నుండి పది వాక్యాలలో జవాబు రాయండి :** $1 \times 4 = 4$

56. భారతదేశ స్వాతంత్ర్యోద్యమంలో బాలగంగాధర తిలక్ పాత్రను వివరించండి.

VI. 57. భారతదేశ పటమును గీచి, దానిలో కింది వాటిని గుర్తించండి : $1 + 3 = 4$

a) $23\frac{1}{2}^{o}$ ఉ. అక్షాంశం

b) ఉత్కల తీరం

c) తుంగభద్రా యోజన

***అంధ విద్యార్థులకు మాత్రం ఈ ప్రశ్న : (ప్రశ్న సంఖ్య 57 కు బదులుగా)***

భారతీయ జనజీవనమునకు హిమాలయాల వలన కలుగు ప్రయోజనాలేవి ? 4

www.careerindia.com

CAREERINDIA



www.careerindia.com